

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 06 | సంచిక : 75 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 15-10-2026 | పేజీలు : 6

# మోగిన స్థానిక భేరి

- ముున్సిపల్, పరిషత్, పంచాయతీలకు షెడ్యూల్
- ఒకేసారి విడుదల చేసిన ఎన్నికల సంఘం
- రాష్ట్రమంతా అమల్లోకి వచ్చిన కోడ్
- 100 పట్టణ స్థానిక సంస్థలకు నోటిఫికేషన్లు
- ఈ నెల 28న మున్సిపల్ ఎన్నికలు
- నవంబరు 3న ఎంపీటీసీ, జడ్పీటీసీలకు..
- నవంబరు 26 నుంచి పంచాయతీలకు..
- మూడు విడతల్లో ఎన్నికలు
- డిసెంబరు 2 దాకా స్థానిక ఎన్నికల జోరు
- పోలింగ్‌లో పాల్గొననున్న
- 1.03 కోట్ల మంది పట్టణ ఓటర్లు
- నోటిఫికేషన్ విడుదల చేసిన పునేఠా




**అమరావతి, అక్టోబరు 14 (జనస్వరం) :** స్థానిక సమరానికి నగారా మోగింది. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్‌ను బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఒకేసారి మున్సిపల్, పరిషత్, గ్రామ పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణకు తేదీలను ప్రకటించింది. ఇందులోభాగంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్లు జారీచేసింది. మిగిలిన 23 పట్టణ స్థానిక సంస్థలకు ప్రస్తుతం నోటిఫికేషన్ జారీచేయలేదు. కోర్టు కేసుల కారణంగా వాటి వార్డు డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. వాటికి తర్వాత నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్ర పునేఠా తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 123 పట్టణ స్థానికసంస్థల్లో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10నగర పంచాయతీలకు ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లతోపాటు మరో 11 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్లు జారీచేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి డిసెంబరు 2 దాకా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. హైకోర్టులో కేసులు ఉండి, ఆలస్యమైనందున 4 కార్పొరేషన్లు, 15 మున్సిపాలిటీలు, 4 నగరపంచాయతీలతో కలిపి మొత్తం 23 పట్టణస్థానిక సంస్థలకు మరోసారి షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు.

పార్టీల అభ్యర్థనలన్నీ పరిశీలిస్తాం.. :

రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో అందిన అభ్యర్థనలపై చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా అన్నారు. అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికీ పోటీ చేసే హక్కు ఉంటుందని, నామినేషన్ల దాఖలులో ఆటంకాలు ఎదురు కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూ సర్టిఫికెట్‌లను కూడా 24 గంటల్లోపు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీ పుటేజీ ఏర్పాటు చేస్తున్నామని, పుటేజీ స్టోరేజ్ 60 రోజుల వరకు ఉండేలా ఆదేశాలిస్తామన్నారు. మద్యం విచ్చలవిడి ప్రవాహంపై కట్టడికి ఎక్సైజ్‌శాఖను ఆదేశిస్తామన్నారు. అభ్యర్థుల వ్యయాలకు సంబంధించి సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారిని నియమిస్తున్నామని, అదేవిధంగా శాంతిభద్రతల పర్యవేక్షణకు ఐజీ స్థాయి అధికారి అందుబాటులో ఉంటారన్నారు. బుధవారం నుంచి కోడ్ అమల్లోకి వస్తున్నందున జిల్లా ఎస్పీ, కలెక్టర్లు ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థులకు భద్రత కల్పించాలన్నారు. కొత్త పథకాలు గ్రామాల్లోగాని, పట్టణాల్లో గాని ప్రారంభించరాదన్నారు. సంక్షేమ పథకాలు యథావిధిగా అమలవుతాయన్నారు.

3942 వార్డులకు ఎన్నికలు.. :

రాష్ట్ర వ్యాప్తంగా 87 మున్సిపాలిటీల్లో 3942 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎస్ఈసీ ఈ లిస్ట్‌ను విడుదల చేసింది. ఇందులో అత్యధికంగా తెనాలి, ప్రొద్దుటూరు, హిందూపురం, ఆదోని, నంద్యాల మున్సిపాలిటీల్లో 52 వార్డులున్నాయి. అలానే చిలకలూరిపేట, మదనపల్లె, తాడిపత్రి, గుంతకల్, ధర్మవరం మున్సిపాలిటీల్లో 48 వార్డులున్నాయి. 18న నామినేషన్లు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అదే రోజు ఎన్నికల అధికారులు నోటీసులు జారీచేయడంతో పాటు 18న నామినేషన్లను స్వీకరిస్తారు. 19న స్క్రూటినీ చేస్తారు. పట్టణ స్థానికసంస్థలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియపై అప్పీలు చేసుకునే అవకాశం లేదు. ఈ నెల 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువిచ్చారు. అదే రోజు పోటీలో ఉన్నవారితో తుది జాబితా ప్రకటిస్తారు. 28వ తేదీన ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు నిర్వహిస్తారు. ఎక్కడైనా పోలింగ్ నిలిచిపోతే 29న రీపోలింగ్ నిర్వహించి, 30న ఓట్లను లెక్కించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు.

**13 కార్పొరేషన్లకు ఎన్నికలు :**

విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్‌తో పాటు వార్డు సభ్యుల ఎన్నికలకు నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లకు కూడా ప్రత్యేక నోటిఫికేషన్లు విడుదల చేశారు. మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులను ఎన్నుకోనున్నారు. కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో వైస్ చైర్‌పర్సన్‌లను ఎన్నుకునేందుకు నవంబర్ 1న ఎన్నికైన సభ్యులకు నోటీసులు జారీచేసి, నవంబరు 5 లేక 6 తేదీల్లో ఎన్నుకుంటారు.

**నవంబరు 3న ప్రాదేశిక ఎన్నికలు :**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించనున్నారు. ఈ నెల 19న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అక్టోబర్ 21న ఎన్నికల నోటీసులు జారీచేస్తారు. 23వ తేదీ నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ కాగా, 24న పరిశీలన, 27న ఉపసంహరణ ప్రక్రియ ముగుస్తుంది. నవంబర్ 3న పోలింగ్, అవసరమైతే 4న రీపోలింగ్, 5న ఓట్ల లెక్కింపు చేపడతారు.

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు :**

గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడతల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. తొలి విడత నవంబరు 13న, రెండో విడత నవంబరు 16న, మూడో విడత నవంబరు 19న నోటిఫికేషన్లు జారీ చేస్తారు. మొదటి విడతలో నవంబరు 26న, రెండో విడతలో నవంబరు 29న, మూడో విడతలో డిసెంబరు 2న పోలింగ్ నిర్వహిస్తారు. అవసరమైన చోట్ల వరుసగా నవంబరు 27, 30, డిసెంబరు 3వ తేదీల్లో రీపోలింగ్ చేపడతారు.

## జీవితం - వి"చిత్రం"







జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా



# ఇండి కూటమివైపు జగన్ అడుగులు?

**- ఎన్నికల సంఘంపై విమర్శల వెనుక రాజకీయ వ్యూహమా?**

**- రెండున్నరేళ్ల తర్వాత ఎన్నికల ఫలితాలపై ప్రశ్నలెందుకు?**



రాజకీయాల్లో ఎప్పుడు ఏ అంశాన్ని తెరపైకి తీసుకురావాలన్నది కూడా ఒక వ్యూహమే. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారం కోల్పోయిన తర్వాత మరోలా వ్యవహరించడం రాజకీయ పార్టీలకు కొత్తేమీ కాదు. అయితే, ప్రజాస్వామ్య వ్యవస్థలపై సందేహాలు వ్యక్తం చేసేటప్పుడు వాటి వెనుక ఉన్న ఉద్దేశం కంటే, లేవనెత్తుతున్న ప్రశ్నల్లో వాస్తవం ఎంత ఉందన్నదే ముఖ్యం. ఇప్పుడు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సంఘం పనితీరుపై చేస్తున్న విమర్శలు, వామపక్ష నేతలతో జరుపుతున్న సమావేశాలు, జాతీయ రాజకీయాలపై సాగుతున్న చర్చలు ఈ కోణంలోనే ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత రాష్ట్రంలో వైసీపీ రాజకీయంగా ఒంటరైందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. మరోవైపు, రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలో ఉండగా, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో జగన్ తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జాతీయ స్థాయిలో కొత్త సమీకరణాలకు ప్రయత్నిస్తున్నారా? కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి దగ్గరవ్వాలనే ఆలోచన చేస్తున్నారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నాయి. అయితే, ఇవన్నీ ప్రస్తుతానికి రాజకీయ విశ్లేషణలు, ఊహాగానాలే తప్ప వైసీపీ ఇండి కూటమిలో చేరబోతున్నట్లు అధికారిక ప్రకటన లేదు.

**ఎన్డీఏతో సాన్నిహిత్యం నుంచి ప్రతిపక్షాల వైపు చూపు! :**

వైసీపీ గత పాలనలో పార్లమెంటులో ఎన్డీయే ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో మద్దతు తెలిపింది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వ బిల్లులకు మద్దతు ఇవ్వడం ద్వారా బీజేపీతో ప్రత్యక్ష ఘర్షణకు దూరంగా ఉండే వైఖరిని అనుసరించింది. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తమ మద్దతు అని వైసీపీ వాదించినప్పటికీ, ఆ పార్టీ అనుసరించిన రాజకీయ విధానం అప్పట్లో చర్చనీయాంశమైంది. కానీ, 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మారిపోయాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, కేంద్రంలో తెలుగుదేశం కీలక భాగస్వామిగా కొనసాగడం, వైసీపీకి అసెంబ్లీలో పరిమిత ప్రాతినిధ్యమే దక్కడం వంటి పరిణామాలు జగన్ రాజకీయ వ్యూహంపై ఒత్తిడి పెంచాయి. రాష్ట్రంలో అధికార కూటమిని ఎదుర్కోవడంతోపాటు, జాతీయ స్థాయిలోనూ తన వాదనకు మద్దతు కూడగట్టుకోవాల్సిన అవసరం వైసీపీకి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బీజేపీకి దూరంగా ఉంటూ కాంగ్రెస్, వామపక్షాలకు దగ్గరవ్వాలనే ప్రయత్నం జరుగుతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే, రాజకీయంగా ఒక పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం, మరో పార్టీతో కలిసి పనిచేయడం, అధికారికంగా ఒక కూటమిలో చేరడం.. ఈ మూడింటికీ తేడా ఉంది. ఆ తేడాను గుర్తించకుండా ముందుగానే ఒక నిర్ణయానికి రావడం సరికాదు. అయినప్పటికీ, వైసీపీ ఇటీవలి వైఖరిలో వస్తున్న మార్పులను గమనిస్తే, భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ఆ పార్టీ ఆలోచిస్తున్నదా అన్న సందేహం కలగడం సహజం.

**ఎన్నికల సంఘంపై విమర్శలు.. కొత్త రాజకీయ దిశకు సంకేతమా? :**

ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల సవరణ, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాలపై వైసీపీ కూడా తన గళాన్ని పెంచుతోంది. 2024 ఎన్నికల నిర్వహణపై తొమ్మిది ప్రశ్నలను లేవనెత్తుతూ పార్టీ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం ఈ క్రమంలోనే చూడాలి. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థను ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు ఉంది. ఎన్నికల నిర్వహణపై అనుమానాలుంటే వాటికి ఆధారాలు చూపాలి. సంబంధిత వివరాలను సేకరించి, నిబంధనల ప్రకారం అభ్యంతరాలు తెలియజేయాలి. ప్రజాస్వామ్యంలో పారదర్శకతను కోరడం తప్పు కాదు. అయితే, ప్రశ్నలు ఎప్పుడు వేస్తున్నారు, వాటికి ఆధారాలేమిటి, వాటి ద్వారా ఏం సాధించాలనుకుంటున్నారన్న అంశాలు కూడా రాజకీయంగా చర్చకు వస్తాయి. గతంలో కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉన్న వైసీపీ ఇప్పుడు ఎన్నికల సంఘం వ్యవహారాలపై ప్రతిపక్షాల వాదనలకు దగ్గరగా మాట్లాడుతుండటం రాజకీయ పరిశీలకుల దృష్టిని ఆకర్షిస్తోంది. దీన్ని ఇండియా కూటమికి చేరువయ్యే ప్రయత్నంగా కొందరు విశ్లేషిస్తున్నారు. అయితే, ఎన్నికల సంఘంపై విమర్శలు చేయడమే ఒక రాజకీయ కూటమిలో చేరడానికి సంకేతమని చెప్పలేం. ఆ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉన్నాయా లేదా అన్నదే అసలు పరీక్ష. రాజకీయంగా ఒకరికి దగ్గరవ్వడానికి మరొకరిని వ్యతిరేకించడం సులభమే. కానీ, ప్రజల ముందు నిలబడేది మాటలతో కాదు, వాటిని సమర్థించే ఆధారాలతోనే. అందుకే వైసీపీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు, సంబంధిత పత్రాలు ఉంటే వాటిని ప్రజల ముందుంచాలి. అప్పుడు మాత్రమే ఆ విమర్శలకు విశ్వసనీయత పెరుగుతుంది.

**వామపక్షాలతో భేటీలు.. పొత్తులకు పునాది వేస్తున్నారా? :**

జగన్ ఇటీవల సీపీఐ నేతలతో సమావేశమై కలిసి పోరాటాలు చేస్తామని ప్రకటించడం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే అంశాలపై వామపక్షాలతో కలిసి పనిచేయాలనే నిర్ణయం వైసీపీకి కొత్త రాజకీయ అవకాశాలను తెచ్చిపెట్టవచ్చున్న చర్చ సాగుతోంది. సీపీఐ, సీపీఎం వంటి వామపక్షాలకు రాష్ట్రంలో తమకంటూ ప్రత్యేక రాజకీయ సంప్రదాయం, కార్యకర్తల బలం ఉన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో వామపక్షాలు కీలక భాగస్వాములుగా ఉండటంతో, వాటితో వైసీపీ సంబంధాలు మెరుగుపడితే జాతీయ ప్రతిపక్షాలతోనూ ఆ పార్టీకి సంభాషణకు అవకాశం ఏర్పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఒకే వేదికపైకి రావడం, కొన్ని అంశాలపై కలిసి పోరాడటం, ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడం వేర్వేరు దశలు. రాజకీయాల్లో చేతులు కలిపిన ప్రతిసారీ మనసులు కలిసినట్లే కాదు. అందువల్ల జగన్ సీపీఐ నేతలతో సమావేశమయ్యారనే కారణంతోనే వైసీపీ ఇండియా కూటమిలో చేరుతుందని తేల్చేయలేం. అదే సమయంలో, 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే రాజకీయ బలాబలాలను అంచనా వేయడం, కొత్త సంబంధాలను ఏర్పరచుకోవడం ఏ పార్టీకి అయినా సహజమే. రాష్ట్రంలో బలమైన అధికార కూటమిని ఎదుర్కోవాలంటే వైసీపీకి కొత్త రాజకీయ వ్యూహం అవసరమని ఆ పార్టీ భావిస్తే, వామపక్షాలతో సాన్నిహిత్యం పెంచుకోవడం అందులో భాగం కావచ్చు. ఈ ప్రయత్నం ఎంతవరకు ముందుకు సాగుతుందో కాలమే నిర్ణయిస్తుంది.

**షర్మిలతో విభేదాలు.. కాంగ్రెస్ దారిలో జగన్‌కు అడ్డంకేనా? :**

జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు దగ్గరవ్వాలని జగన్ భావిస్తే, ఆ దిశలో ఆయనకు ఎదురయ్యే ప్రధాన రాజకీయ చిక్కుల్లో వైఎస్ షర్మిలతో ఉన్న విభేదాలు ఒకటి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల కొనసాగుతున్న నేపథ్యంలో, జగన్ కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తే రాష్ట్రంలో ఆ పార్టీ నాయకత్వంతో సంబంధాలు ఎలా ఉంటాయన్న ప్రశ్న తలెత్తుతుంది. జగన్, షర్మిల మధ్య రాజకీయ విభేదాలు ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకత్వంతో సంబంధాలు మెరుగుపరచుకోవడం అంత సులభమైన వ్యవహారం కాకపోవచ్చు. జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకున్నంత మాత్రాన రాష్ట్ర స్థాయిలో ఉన్న విభేదాలు వెంటనే తొలగిపోవు. రాజకీయ ప్రయోజనాలు, నాయకత్వ ప్రశ్నలు, రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తు వంటి అంశాలు ఈ సమీకరణాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. మరోవైపు, రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని ఎదుర్కోవడానికి ప్రతిపక్షాల మధ్య సమన్వయం అవసరమని ఇతర పార్టీలు భావిస్తే, వైసీపీతో సంబంధాలపై పునరాలోచన జరగవచ్చు. కానీ, అటువంటి సమన్వయం ఏర్పడాలంటే కేవలం ప్రభుత్వ వ్యతిరేకత సరిపోదు. పరస్పర విశ్వాసం, రాజకీయ ప్రయోజనాలపై స్పష్టత, నాయకత్వ అంశాలపై అవగాహన కూడా అవసరం.

**రెండున్నరేళ్ల తర్వాత ఎన్నికల లెక్కలపై ప్రశ్నలెందుకు? :**

ఇక 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై వైసీపీ తాజాగా లేవనెత్తుతున్న ప్రశ్నలు మరో చర్చకు దారితీస్తున్నాయి. 2024 మే 13న ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ జరిగింది. అప్పటికి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వమే అధికారంలో ఉంది. పోలింగ్ రోజు రాత్రి ఆలస్యంగా ఓటింగ్ కొనసాగడం, పోలింగ్ శాతంలో మార్పులు, ఎన్నికల వివరాల వెల్లడికి పట్టిన సమయం వంటి అంశాలపై ఇప్పుడు ప్రశ్నలు లేవనెత్తడం వెనుక ఉద్దేశమేమిటన్న చర్చ మొదలైంది. పోలింగ్ పూర్తయిన వెంటనే సంబంధిత వివరాలను అడిగి తెలుసుకోవడానికి, అధికారిక గణాంకాలను పరిశీలించడానికి, అభ్యంతరాలుంటే ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లడానికి అవకాశాలు ఉన్నాయి. అప్పుడు ప్రశ్నించకుండా, ఎన్నికల ఫలితాలు వెలువడి, రాజకీయ పరిణామాలు మారిన తర్వాత ఇదే అంశాలను తెరపైకి తీసుకురావడం సహజంగానే అనుమానాలకు తావిస్తుంది. అయితే, ఆలస్యంగా ప్రశ్నించారన్న కారణంతోనే ఆ ప్రశ్నల్లో వాస్తవం లేదని కొట్టిపారేయలేం. ప్రశ్నల సమయంతోపాటు వాటి వెనుక ఉన్న ఆధారాలను కూడా పరిశీలించాలి. పోలింగ్ రోజు సాయంత్రం ఆరు గంటల తర్వాత కూడా క్యూల్లో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించడం ఎన్నికల ప్రక్రియలో భాగం. నిర్ణీత సమయానికి క్యూలో ఉన్నవారికి నిబంధనల ప్రకారం ఓటు వేసే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆరు గంటల తర్వాత పోలింగ్ కొనసాగిందనే ఒక్క కారణంతోనే అక్రమాలు జరిగాయని చెప్పలేం. అదే సమయంలో, పోలింగ్ శాతం ఎందుకు పెరిగింది, సమయాల వారీగా ఎంత పోలింగ్ నమోదైంది, అధికారిక వివరాలు ఏమి చెబుతున్నాయి వంటి ప్రశ్నలకు గణాంకాల ఆధారంగా సమాధానం చెప్పాలి. 2024 ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 అసెంబ్లీ స్థానాలే దక్కడం ఆ పార్టీకి భారీ రాజకీయ ఎదురుదెబ్బ. ఈ ఫలితం వెనుక ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తి, పాలనపై వ్యతిరేకత, కూటమి పట్ల ఏర్పడిన ఆదరణ వంటి అంశాలను రాజకీయంగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. అయితే, ఓటమి వచ్చిందనే కారణంతో ఎన్నికల నిర్వహణపై ప్రతి అభ్యంతరాన్నీ రాజకీయ నాటకంగా కొట్టిపారేయడం ఎంతవరకు సమంజసమో, ఎన్నికల ఫలితాలను ప్రశ్నిస్తున్నామనే పేరుతో ఆధారాలు లేని ఆరోపణలు చేయడం కూడా అంతే సమంజసం కాదు. ప్రజాస్వామ్యంలో గెలిచినవారికి ప్రశ్నలకు అతీతమైన స్థానం లేదు. ఓడిపోయినవారికి మాత్రం ప్రతి ఫలితాన్ని అనుమానించే హక్కు ఉందని కూడా భావించకూడదు. గెలుపోటములు ప్రజల తీర్పు ద్వారా నిర్ణయమవుతాయి. ఆ తీర్పుపై అభ్యంతరాలుంటే వాటిని నిర్దిష్ట ఆధారాలతోనే ముందుకు తీసుకెళ్లాలి. లేకపోతే రాజకీయ అసంతృప్తిని ఎన్నికల అనుమానాలుగా చిత్రీకరిస్తున్నారన్న విమర్శ తప్పదు.

**ఫామ్-20 వివరాలు.. ఆరోపణలకు ఆధారాలున్నాయా? :**

ఎన్నికల ఫలితాలకు సంబంధించిన ఫామ్-20 వివరాలు, పోలింగ్ గణాంకాలు, ఓట్ల లెక్కింపునకు సంబంధించిన అధికారిక పత్రాలు కీలకమైనవి. వీటి ఆధారంగానే ఎన్నికల నిర్వహణపై వచ్చే సందేహాలను పరిశీలించాలి. ఫామ్-20 పత్రాల లభ్యతలో జాప్యం జరిగిందని ఎవరైనా ఆరోపిస్తే, ఆ జాప్యం ఎక్కడ జరిగింది, ఏ నియోజకవర్గంలో జరిగింది, సంబంధిత పత్రాలు ఎప్పుడు అందుబాటులోకి వచ్చాయి వంటి వివరాలను వెల్లడించాలి. 2019 ఎన్నికల సమయంలో ఇదే తరహా పత్రాల విడుదలకు ఎంత సమయం పట్టింది? అప్పుడు వైసీపీ లేదా ఇతర పార్టీలు ఏవైనా అభ్యంతరాలు వ్యక్తం చేశాయా? ఆ వివరాలను కూడా పక్కపక్కన పెట్టి పరిశీలిస్తేనే ఒక స్పష్టమైన అవగాహనకు రావచ్చు. గతంలో ఏం జరిగిందన్నది పక్కన పెట్టి, ఇప్పుడు జరిగిన ప్రతి పరిణామాన్నీ అనుమానాస్పదంగా చూడటం ఒక పద్ధతి కాదు. అదే సమయంలో, గతంలో తప్పు జరగలేదని చెప్పి ప్రస్తుత ప్రశ్నలను విస్మరించడమూ సరైన విధానం కాదు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగినప్పుడు ఒకే పోలింగ్ కేంద్రంలో రెండు ఎన్నికలకు వేర్వేరు సంఖ్యలో ఓట్లు నమోదవడం సహజమే. ఓటరు ఒక ఎన్నికలో ఓటు వేసి, మరో ఎన్నికలో వేయకపోవచ్చు. అందువల్ల రెండు ఎన్నికల్లో నమోదైన ఓట్ల సంఖ్యల్లో తేడా ఉందనే ఒక్క అంశం అక్రమాలకు సాక్ష్యంగా మారదు. ఆ తేడాకు సంబంధించిన వివరాలు, అధికారిక గణాంకాలు, సంబంధిత నిబంధనలను పరిశీలించిన తర్వాతే నిర్ణయానికి రావాలి. వైసీపీ దగ్గర ఎన్నికల నిర్వహణపై అనుమానాలను సమర్థించే గణాంకాలు, పత్రాలు ఉంటే వాటిని ప్రజల ముందుంచాలి. ఎన్నికల సంఘం నుంచి వివరణ కోరాలి. చట్టపరంగా అందుబాటులో ఉన్న మార్గాలను వినియోగించుకోవాలి. ఆరోపణలతో రాజకీయంగా కొంత చర్చ రేకెత్తించవచ్చు. కానీ, ఆధారాలు లేకుండా ప్రజల్లో విశ్వాసం సంపాదించడం సాధ్యం కాదు. లెక్కలుంటే బయటపెట్టాలి.. సందేహాలుంటే ఆధారాలతో నిరూపించాలి. ఇదే ప్రజాస్వామ్యబద్ధమైన విధానం.

## ఎడిటోరియల్

**గెలిచినప్పుడు ఒక మాట.. ఓడినప్పుడు మరో మాటా? :**

ఎన్నికల ఫలితాలపై రాజకీయ పార్టీలు స్పందించడం సహజం. కానీ, తమకు అనుకూలంగా వచ్చినప్పుడు ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం ప్రకటించి, ప్రతికూల ఫలితాలు వచ్చినప్పుడు అదే ప్రక్రియను అనుమానించడం రాజకీయ పార్టీల విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. 2019లో వైసీపీ ఘన విజయం సాధించినప్పుడు ఎన్నికల నిర్వహణపై ఇదే స్థాయిలో ప్రశ్నలు లేవనెత్తారా? లేవనెత్తితే వాటికి వచ్చిన సమాధానాలేమిటి? ఇప్పుడు చేస్తున్న ఆరోపణలకు అప్పటి వైఖరికి మధ్య ఏమైనా తేడా ఉందా? అనే ప్రశ్నలు సహజంగానే ఎదురవుతాయి. రాజకీయాల్లో గెలుపు వచ్చినప్పుడు ప్రజల తీర్పుగా స్వీకరించి, ఓటమి వచ్చినప్పుడు వ్యవస్థనే ప్రశ్నించడం ద్వంద్వ ప్రమాణాలనే విమర్శకు దారితీస్తుంది. అయితే, గతంలో ఒక పార్టీ ప్రశ్నించలేదని ఇప్పుడు ప్రశ్నించకూడదనే నియమం లేదు. ప్రశ్నించే హక్కు అందరికీ ఉంది. కానీ, ఆ హక్కును వినియోగించుకునేటప్పుడు నిజాయితీ, ఆధారాలు, ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలి. 2024 ఎన్నికల ఫలితాలు వైసీపీకి ఎందుకు అంత ప్రతికూలంగా వచ్చాయి? గత ఐదేళ్ల పాలనపై ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఏర్పడింది? సంక్షేమ పథకాలు, అభివృద్ధి, పాలనా విధానం, రాజకీయ ప్రత్యర్థులపై వ్యవహరించిన తీరు వంటి అంశాలు ఓటర్ల నిర్ణయాన్ని ఎంతవరకు ప్రభావితం చేశాయి? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకడం కూడా ఆ పార్టీకి అవసరమే. ఎన్నికల ఫలితాలపై సందేహాలు వ్యక్తం చేయడం ఒక అంశమైతే, ప్రజలు ఎందుకు దూరమయ్యారో తెలుసుకోవడం మరో కీలకమైన అంశం. ప్రజలు ఇచ్చిన తీర్పును అర్థం చేసుకోవడం కంటే, ఆ తీర్పును ప్రశ్నించడంపైనే ఎక్కువ దృష్టి పెడితే రాజకీయ పునరుద్ధరణ కష్టమవుతుంది. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న పార్టీలు తిరిగి బలపడిన ఉదాహరణలు ఉన్నాయి. కానీ, ప్రతి ఓటమినీ ఇతరుల తప్పిదంగా చిత్రీకరించే పార్టీలు ప్రజల్లో విశ్వాసాన్ని తిరిగి పొందడం అంత సులభం కాదు.

**ఎన్నికల సంఘం అంశమా.. రాజకీయ పునరేకీకరణ ప్రయత్నమా? :**

మొత్తంగా చూస్తే, వైసీపీ ఎన్నికల సంఘంపై చేస్తున్న విమర్శలు, వామపక్షాలతో సంబంధాలు పెంచుకునే ప్రయత్నాలు, జాతీయ ప్రతిపక్షాల వైఖరికి దగ్గరగా సాగుతున్న చర్చలు ఒకేసారి తెరపైకి రావడం రాజకీయంగా ఆసక్తికర పరిణామం. ఇవన్నీ జగన్ భవిష్యత్తు వ్యూహంలో భాగమా? 2029 ఎన్నికలకు ముందుగానే జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టుకోవాలని చూస్తున్నారా? రాష్ట్రంలో అధికార కూటమిని ఎదుర్కొనేందుకు కొత్త రాజకీయ భాగస్వామ్యాలకు పునాది వేస్తున్నారా? అన్న ప్రశ్నలకు ఇప్పుడే ఖచ్చితమైన సమాధానం చెప్పలేం. అయితే, వైసీపీ తన రాజకీయ దిశను మార్చుకోవాలని భావిస్తే, అది కేవలం ఎన్నికల సంఘంపై విమర్శలతోనో, వామపక్ష నేతలతో సమావేశాలతోనో పూర్తయ్యే పని కాదు. ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి సంపాదించుకోవడం, గత పాలనపై వచ్చిన విమర్శలకు సమాధానాలు చెప్పడం, పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, రాష్ట్ర ప్రజల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావడం అవసరం. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్నది పాత సామెత. అవసరాలు, పరిస్థితులు, ప్రయోజనాలను బట్టి పొత్తులు మారుతుంటాయి. కానీ, ప్రజల తీర్పును మార్చలేని పార్టీలు తమ వ్యూహాన్ని మాత్రం మార్చుకోవాల్సి వస్తుంది. జగన్ విషయంలోనూ ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. ఇండియా కూటమివైపు అడుగులు వేస్తున్నారన్న ప్రచారం నిజమవుతుందా? లేక రాష్ట్ర రాజకీయాల్లో తన పార్టీ ఉనికిని బలోపేతం చేసుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయా? అనేది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. ఒక్క విషయం మాత్రం స్పష్టం. ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించాలంటే ఆధారాలతో ప్రశ్నించాలి. ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలంటే ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాజకీయ పొత్తులు కుదుర్చుకోవాలంటే పరస్పర విశ్వాసాన్ని సంపాదించుకోవాలి. ఈ మూడింటిలో ఏ ఒక్కదానికీ ప్రచారం ఒక్కటే సరిపోదు. రాజకీయాల్లో పాచికలు వేయడం ఒక ఎత్తయితే, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడం మరో ఎత్తు. రెండోది సాధించినప్పుడే ఏ పార్టీ భవిష్యత్తుకైనా నిజమైన పునాది పడుతుంది.



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భద్రత

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**- 70 మందికి రూ.31.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**- 28 నెలల్లో 1,461 మందికి రూ.15.75 కోట్ల సాయం**



**పెనుకొండ, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం 70 మంది లబ్ధిదారులకు రూ.31,43,227 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పెనుకొండ నియోజకవర్గ పరిధిలో గడిచిన 28 నెలల్లో 1,461 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ.15 కోట్ల 75 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన పేదలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం ఎంతో మేలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో నూతన పెన్షన్లు అందజేయడంతో పాటు పేదలకు గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్యం భారం కాకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

**- 248 మందికి రూ.1.92 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీల పంపిణీ**

**- కష్టకాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధితో కొండంత భరోసా**

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**అద్దంకి, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద కుటుంబానికీ వైద్యం దూరం కాకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుధవారం అద్దంకి ఆర్డీవో కార్యాలయంలో 248 మంది లబ్ధిదారులకు రూ.1,92,08,459 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ)లను ఆయన పంపిణీ చేశారు. ఇందులో 217 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 31 ఎల్ఓసీలు ఉన్నాయి. అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు కొండంత ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు. మెరుగైన వైద్యం పొందేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో అర్హులైన వారికి కూటమి ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. చెక్కులు, ఎల్ఓసీల పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో మంత్రి మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్యం అవసరమైన వారికి సకాలంలో చికిత్స అందించేందుకు ఎల్ఓసీలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. అనుకోని అనారోగ్య సమస్యలతో కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీలు తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు.

**గ్రీవెన్స్‌తో ప్రజా సమస్యల పరిష్కారం :**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా వినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ ఉత్సవ్‌తో నగర సంస్కృతి, సంప్రదాయాలకు జాతీయ గుర్తింపు

- ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కమలేష్ పాస్వాన్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని
- మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు జాతీయ సరస్ మేళా ద్వారా మార్కెటింగ్ అవకాశాలు
- నగర ప్రజలందరూ భాగస్వాములై జరుపుకునే పండుగ విజయవాడ ఉత్సవ్ : ఎంపీ కేశినేని చిన్ని



**విజయవాడ, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** విజయవాడ నగర సాంస్కృతిక వైభవాన్ని, కళలను, సంప్రదాయాలను జాతీయ స్థాయిలో చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కృష్ణానది తీరంలోని పున్నమి ఘాట్ వేదికగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వివిధ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వినోద కార్యక్రమాలు సందర్శకులను అలరిస్తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలను కల్పిస్తోంది. ఈ కార్యక్రమాల్లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాస్వాన్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, చైర్మన్లు పట్టాభి, రఘురామరాజు, ఎరబోతు రమణ, తేజస్వి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ ప్రతినిధి ముత్తవరపు మురళి, సినీ నటులు మురళీమోహన్, రాజా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక సంస్కృతి, కళలకు ప్రోత్సాహం :**
తెలుగులో విజయవాడ ప్రజలకు నమస్కారం తెలిపిన కేంద్ర మంత్రి కమలేష్ పాస్వాన్.. దుర్గామాతకు జై అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎంపీలు కేశినేని చిన్ని, లావు కృష్ణదేవరాయలు ఆహ్వానం మేరకు విజయవాడకు రావడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయని, విజయవాడ ఉత్సవ్ 2.0ను అద్భుతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఉత్సవ్‌తో పాటు సరస్ మేళాను కూడా విజయవంతం చేయాలని కోరారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం శుభపరిణామమని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు అభివృద్ధి చెందాలన్నది ప్రధాని మోదీ లక్ష్యమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు స్థానిక కళలు, సంస్కృతిని ప్రోత్సహించడంతో పాటు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని చెప్పారు.

**మూడు ప్రధాన ఉత్సవాలతో విజయవాడకు ప్రత్యేక గుర్తింపు :**
విజయవాడ ఉత్సవ్ నిర్వహణను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు. నగరంలో పెద్ద సంఖ్యలో ప్రజలను భాగస్వాములుగా చేసి ఇంతటి భారీ కార్యక్రమాన్ని నిర్వహించడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఎంపీ కేశినేని చిన్ని ఆశయం మేరకు మైసూరు, కోల్‌కతా నగరాల్లో నిర్వహించే స్థాయిని మించి విజయవాడలో దసరా ఉత్సవాలు జరగాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరినీ ఉత్సవాల్లో భాగస్వాములుగా చేయడం అభినందనీయమన్నారు. విజయవాడలో ఒకేసారి మూడు ప్రధాన ఉత్సవాలు నిర్వహించడం గొప్ప విషయమని, వాటి నిర్వహణలో కేంద్ర మంత్రి కమలేష్ పాస్వాన్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. జాతీయ సరస్ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారని, వారి ఉత్పత్తులకు ఈ వేదిక ద్వారా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో పలువురు ముఖ్యమంత్రులు కూడా విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారని చెప్పారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలగాలని ఆకాంక్షించారు.

**మహిళా సంఘాల ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు :**
జాతీయ సరస్ మేళాను విజయవాడకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాస్వాన్‌కు నగర ప్రజల తరఫున ఎంపీ కేశినేని చిన్ని కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీని దాటి తొలిసారిగా జాతీయ సరస్ మేళాను నేరుగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో నిర్వహించడం ప్రత్యేకమని పేర్కొన్నారు. ఈ మేళా రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు, స్వయం సహాయక సంఘాలకు స్ఫూర్తినివ్వడంతో పాటు వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో, సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ సహకారంతో ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఉత్సవ్‌కు హాజరుకానున్న ముఖ్యమంత్రులను ఆహ్వానించడంలో ఎంపీ లావు కృష్ణదేవరాయలు ప్రత్యేక చొరవ చూపుతున్నారని, నాయకుల సమష్టి కృషితోనే వేడుకలు విజయవంతంగా సాగుతున్నాయని వివరించారు. విజయవాడ ఉత్సవ్ కేవలం నిర్వాహకులు నిర్వహించే కార్యక్రమం మాత్రమే కాదని, నగర ప్రజలందరూ భాగస్వాములై జరుపుకునే పండుగ అని కేశినేని చిన్ని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఉత్సవ్‌కు హాజరుకానున్నారని తెలిపారు. గత ఏడాది తొలి సంచికను యువనేత నారా లోకేష్ ప్రారంభించగా, ఈ ఏడాది ఉత్సవ్ 2.0ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందిస్తున్న సహకారం, నాయకుల సమష్టి కృషి ఉత్సవాల నిర్వహణకు దోహదపడుతున్నాయని చెప్పారు. విజయవాడ నగర సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడం, దసరా ఉత్సవాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, స్థానిక కళాకారులను ప్రోత్సహించడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం విజయవాడ ఉత్సవ్ ప్రధాన లక్ష్యాలని ఎంపీ కేశినేని చిన్ని వివరించారు.

# కృష్ణానగర్-యూసుఫ్‌గూడలో స్థానిక సమస్యలు.. పరిష్కారానికి ఎదురుచూపులు

- రోడ్లు, డ్రైనేజీ, చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి అవసరం
- ట్రాఫిక్ నియంత్రణ, రహదారి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబర్ 14 (జనస్వరం) :** నగరంలోని కృష్ణానగర్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో స్థానిక సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. రహదారులు, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, పారిశుద్ధ్యం, ట్రాఫిక్, రహదారి ఆక్రమణలు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై సమగ్ర పరిశీలన చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

**రహదారులు, డ్రైనేజీపై దృష్టి సారించాలి :**
కాలనీల్లో రహదారుల పరిస్థితి, గుంతలు, దెబ్బతిన్న మార్గాలు, అసంపూర్తి మరమ్మతులపై అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, రహదారులపై మురుగునీరు నిలిచే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. మురుగునీటి నిల్వల వల్ల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారాలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

**చెత్త నిర్వహణ పక్కాగా ఉండాలి :**
పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ, తరలింపును క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.

**ట్రాఫిక్, ఆక్రమణల సమస్యలకు పరిష్కారమేది? :**
కృష్ణానగర్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో నివాస, వాణిజ్య కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలు, పార్కింగ్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రహదారులపై ఆక్రమణలు ఉన్నట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, పాదచారులు సురక్షితంగా వెళ్లేందుకు ఫుట్‌పాత్‌లను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

**తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ :**
ప్రజలకు నాణ్యమైన తాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. నీటి సరఫరాలో అంతరాయాలు, పైపుల లీకేజీలు, కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.

**శాఖల మధ్య సమన్వయం అవసరం :**
స్థానిక సమస్యల పరిష్కారంలో జీహెచ్ఎంసీ, జలమండలి, ట్రాఫిక్ పోలీసులతో పాటు సంబంధిత ప్రజాప్రతినిధుల సమన్వయం కీలకమని స్థానికులు పేర్కొంటున్నారు. సమస్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి నిర్దిష్ట గడువుతో కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు. కృష్ణానగర్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# షేక్‌పేటలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

- గుట్ట పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో వేడుకలు
- దివంగత మాగంటి గోపీనాథ్ సేవలను గుర్తుచేసుకున్న మాగంటి సునీత
- మహిళలకు బతుకమ్మ కానుకల పంపిణీ



**హైదరాబాద్, అక్టోబర్ 14 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మాగంటి సునీత గోపీనాథ్ ఆధ్వర్యంలో షేక్‌పేట డివిజన్‌లోని గుట్ట పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ షేక్‌పేట డివిజన్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దివంగత మాగంటి గోపీనాథ్ ప్రతి సంవత్సరం ప్రజలతో కలిసి బతుకమ్మ పండుగను జరుపుకొనేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదని భావోద్వేగానికి గురయ్యారు. ఆయన సతీమణిగా, ఆయన ప్రారంభించిన కార్యక్రమాలను ప్రతి సంవత్సరం కొనసాగిస్తానని చెప్పారు. ఈ వేడుకలు రాజకీయ లబ్ధి కోసం, పదవుల కోసం నిర్వహిస్తున్నవి కావని స్పష్టం చేశారు. గోపీనాథ్ ప్రజలనే తన కుటుంబంగా భావించిన గొప్ప నాయకుడని, ఆయన ఎక్కడికీ వెళ్లిపోలేదని, ప్రజలు జరుపుకునే ప్రతి పండుగలో, వారి ఆనందంలో, చిరునవ్వుల్లో ఎప్పటికీ జీవించే ఉంటారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలకు మాగంటి సునీత బతుకమ్మ కానుకలను పంపిణీ చేశారు. మాజీ మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాగంటి సునీత కుమార్తెలు మాగంటి అక్షర, మాగంటి దిశిరాతో పాటు వివిధ డివిజన్లకు చెందిన సీనియర్ నాయకులు మొయిడ్ ఖాన్, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యతో వికాసం.. ఉద్యోగాల కల్పనలో టీడీపీ ముందంజ

- 14 సార్లు డీఎస్సీ నిర్వహించిన ఘనత టీడీపీదే
- 1.96 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగావకాశాలు
- బ్రాహ్మణ నిరుద్యోగ యువత డీఎస్సీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్



**మంగళగిరి, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** విద్యతోనే వికాసం సాధ్యమని నమ్మిన తెలుగుదేశం పార్టీ దశాబ్దాలుగా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో ముందంజలో ఉందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ తెలిపారు. రాష్ట్ర చరిత్రలో 14 సార్లు ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ) నిర్వహించిన ఘనత టీడీపీదేనని, ఇప్పటివరకు సుమారు 1.96 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ ఉద్యోగావకాశాలు కల్పించిన చరిత్ర సీఎం చంద్రబాబుదని కొనియాడారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, ఉపాధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని బుచ్చి రాంప్రసాద్ అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతం 72 శాతంగా ఉండగా, ప్రస్తుతం 76 నుంచి 78 శాతానికి పెరిగిందని వివరించారు. గతంలో ప్రైవేటు విద్యాసంస్థల ఫలితాలకే ఎక్కువ ప్రాధా న్యత లభించేదని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైతం ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ బడులను నాణ్యమైన విద్యకు వేదికలుగా తీర్చిదిద్దేం దుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువ లు, సంస్కారం నేర్పించడంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని బుచ్చి రాంప్రసాద్ తెలి పారు. తల్లిదండ్రులను గౌరవించడం, గురువుల పట్ల వినయ విధేయతలతో మెలగడం వంటి భార తీయ సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును భాగస్వామిగా చేసుకొని విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, సంస్కారం, బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించేలా ప్రత్యేక పుస్తకాన్ని విడుదల చేయడం అభినందనీయమన్నారు. గత వైసీపీ పాలనలో విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాల బారిన పడిన పరిస్థితులు నెలకొన్నాయని, కూటమి ప్రభుత్వం విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంతోపాటు మత్తు పదార్థాల దుర్వి నియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపడుతోందన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా 25 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బ్రాహ్మణ నిరుద్యోగ యువత ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగ ప్రకటనలు, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బుచ్చి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే బ్రాహ్మణ అభ్యర్థులకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు, అధ్యయన సామగ్రి, అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉద్యోగాల సాధనకు అవసరమైన సహాయ సహకారాల కోసం నిరుద్యోగ యువత బ్రాహ్మణ కార్పొరే షన్‌ను సంప్రదించాలని కోరారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు అర్హు లైన బ్రాహ్మణ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా కార్పొరేషన్ పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

# జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ

- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పవన్ కల్యాణ్
- ప్రజాసేవలో సమష్టిగా ముందుకు సాగుదామని పిలుపు



**మంగళగిరి, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** దివంగత వంగవీటి మోహన రంగా తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ బుధవారం సాయంత్రం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరేందుకు కేంద్ర కార్యాలయానికి వచ్చిన వంగవీటి రాధాకృష్ణకు పవన్ కల్యాణ్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని స్వాగతం పలికారు. అనంతరం రాధాకృష్ణ తన అనుచరులను పవన్ కల్యాణ్‌కు పరిచయం చేశారు. వారందరితోనూ పవన్ ఆప్యాయంగా మాట్లాడి, ప్రత్యేకంగా ఫొటోలు దిగారు. జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజాసేవలో సమష్టిగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా నేడు సరస్ మేళా ప్రారంభోత్సవం

- ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి కొండపల్లి, ఎంపీ కేశినేని చిన్ని
- 480 స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులతో జాతీయ స్థాయి ప్రదర్శన



**విజయవాడ, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** కృష్ణా నది తీరంలోని పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సరస్ మేళా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అక్టోబర్ 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ మేళా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని బుధవారం మేళా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 480 స్వయం సహాయక సంఘాలకు చెందిన ఉత్పత్తులతో సరస్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం ఈ మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. మహిళలు ఉత్పత్తుల తయారీతోపాటు విక్రయాల్లోనూ స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామని, విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి సరస్ మేళా దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి మేళాకు ప్రధానమంత్రి ఆశీస్సులు ఉన్నాయని కేశినేని చిన్ని తెలిపారు. ఢిల్లీ తర్వాత విజయవాడలో జాతీయ స్థాయిలో సరస్ మేళా నిర్వహించడం విశేషమన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను పరిచయం చేసేలా ప్రత్యేక ప్రదర్శనశాలలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు, నగర ప్రజలు సరస్ మేళాను సందర్శించాలని ఎంపీ కోరారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 17, 18 తేదీల్లో తెలంగాణ ముఖ్యమంత్రి విజయవాడ పర్యటనకు వచ్చే అవకాశం ఉందని, కర్ణాటక ముఖ్యమంత్రి సైతం సరస్ మేళాకు హాజరుకానున్నారని కేశినేని చిన్ని తెలిపారు. ఈ మేళా మహిళా సాధికారతకు, స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాల పెంపునకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దీర్ఘకాలిక సేవలు విశ్వవిద్యాలయ ప్రగతికి కీలకం

- 18 ఏళ్లుగా సేవలందిస్తున్న 32 మంది బోధన సిబ్బందికి సత్కారం
- ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీ. విజయ ప్రకాష్




**పులివెందుల, అక్టోబర్ 14 (జనస్వరం) :** విశ్వవిద్యాలయ అభివృద్ధిలో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న బోధన సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీ. విజయ ప్రకాష్ కొనియాడారు. 2008లో నియమితులై గత 18 ఏళ్లుగా విలువైన సేవలందిస్తున్న 32 మంది బోధన సిబ్బందిని ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. ఆర్జీయూకేటీ ఆర్కేవ్యాలిని బిట్స్ పిలానీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల స్థాయికి అభివృద్ధి చేసే సామర్థ్యం ఉందన్నారు. విశ్వవిద్యాలయ ప్రగతికి బోధన సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ సంస్థ అభివృద్ధికి మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పరిశోధన, సంస్థాగత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారిణి డా. రత్నకుమారి, అకడమిక్ డీన్ జిలాని, విద్యార్థి సంక్షేమ విభాగం ప్రతినిధి దీపిక, క్యాంపస్ నిర్వహణ విభాగం ప్రతినిధి బాల ఓబయ్య, ఈబీఎస్ కోఆర్డినేటర్ రోజర్ బిన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

- నలుగురు లబ్ధిదారులకు ఎల్ఓసీ పత్రాల పంపిణీ
- ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**పెనమలూరు, అక్టోబర్ 15 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలిచే చర్యల్లో భాగంగా పెనమలూరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.4,25,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎల్ఓసీ పత్రాలను పంపిణీ చేశారు. పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ పత్రాలను అందజేశారు. వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక తోడ్పాటు అందనుంది. ఈ కార్యక్రమంలో అనుమోలు ప్రభాకర్, కోయ ఆనంద ప్రసాద్, రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్, తుమ్మలపల్లి హరికృష్ణ, జడ వెంకటేశ్వరరావు, అంగిరేకుల మురళి, బొంగరాల అబ్రహం, కొమ్మినేని వెంకటేష్, సుంకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంజీనగర్‌లో జనసేన ప్రచారానికి విశేష స్పందన

**కూటమికే ఓటేస్తామంటూ ప్రజల మద్దతు**



**నెల్లూరు, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నగర కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ (పాత 16వ డివిజన్) రాంజీనగర్‌లో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, వీరమహిళ విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఇంటింటి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి గడపను ఆత్మీయంగా పలకరిస్తూ స్థానికుల సమస్యలను తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రజలకు వివరిస్తున్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా స్థానికులు జనసేన నాయకులను ఆత్మీయంగా పలకరిస్తూ, "మేమంతా కూటమికే ఓటేస్తాం.. మీకు అండగా ఉంటాం" అంటూ తమ మద్దతును తెలియజేస్తున్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ఈ స్పందన జనసేన శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. ఆర్థిక ఇబ్బందులు, అనేక సవాళ్లతో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అంత సులభమైన విషయం కాదని, దానికి దూరదృష్టి, నిరంతర శ్రమ, బలమైన సంకల్పం, ప్రజల పట్ల అంకిత భావం అవసరమని నాయకులు పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజాసేవా స్ఫూర్తి పాలనలో విలువలు, బాధ్యత, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలు పడుతున్నాయని పేర్కొన్నారు. నెల్లూరు నగరాన్ని మునుపెన్నడూ లేని రీతిలో అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ శాఖ మంత్రి, నగర ఎమ్మెల్యే పొంగూరు నారాయణ కృషి చేస్తున్నారని తెలిపారు. నెల్లూరును ఆధునిక నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, అమరావతి రాజధాని నిర్మాణం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకులతో పాటు నాగేంద్ర బాలు, నరహరి, కృష్ణమోహన్ రెడ్డి, మల్లిరెడ్డి, కోటా వెంకటేష్, బాలాజీ, సుమంత్, రాజేష్, వీరమహిళలు ప్రవల్లిక, ప్రశాంతి, సుప్రియ, విజయ, ఆమని, శ్రీలక్ష్మి, కృష్ణవేణి, కల్పన, పద్మ, లావణ్య తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

## మహాచండీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం చేసుకున్న దేవినేని ఉమా



**విజయవాడ (గొల్లపూడి), అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** స్థానిక రూరల్ మండలంలోని గొల్లపూడి సాయిపురం కాలనీలో శ్రీ దుర్గాదేవి సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి దుర్గా మండపాన్ని సందర్శించారు. శ్రీ మహాచండీ దేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## తిరువూరు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీల పంపిణీ

- ఎంపీ కేశినేని చిన్ని చొరవతో అర్హులకు ఆర్థిక సాయం
- పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం : కేశినేని జానకి లక్ష్మి



**విజయవాడ, అక్టోబర్ 15 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** తిరువూరు నియోజకవర్గానికి చెందిన 90 మంది అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 1.63 కోట్ల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) పత్రాలను కేశినేని జానకి లక్ష్మి పంపిణీ చేశారు. విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) చొరవతో మంజూరైన ఈ పత్రాలను గురువారం ఉదయం విజయవాడలోని ఎంపీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యానికి దూరమవుతున్న పేద కుటుంబాలకు ఈ నిధి ద్వారా ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు. అర్హులైన బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఎంపీ కేశినేని చిన్ని నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని జానకి లక్ష్మి పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి అలవాల రమేష్‌రెడ్డి, దొడ్డ మాధవరావు, మండల టీడీపీ అధ్యక్షుడు దుబ్బాకు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు హేయం.. నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- ప్రజాస్వామ్యంలో పాత్రికేయులపై భౌతిక దాడులు తగవు
- జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలి
- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్



**ప్రత్తిపాడు, అక్టోబర్ 14 (జనస్వరం) :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తెస్తున్న పాత్రికేయులపై దాడులకు పాల్పడటం సరైన సంస్కృతి కాదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ప్రత్తిపాడు మండలం రౌతుపాలెంలోని నివాసంలో 'ప్రజాశక్తి' విలేకరి సిగిరెడ్డి రమేష్‌ను ఆయన పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యానికి మూలస్తంభాలైన జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. దాడి ఘటనలో పాల్గొన్న నిందితులందరినీ గుర్తించి, చట్టప్రకారం తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. రాష్ట్రంలో పాత్రికేయులకు పూర్తి రక్షణ కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని మురళీకృష్ణంరాజు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం అండ

- మచిలీపట్నంలో సీ వీడ్ తయారీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర
- సీ వీడ్ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్
- మచిలీపట్నంలో రాష్ట్రంలోనే తొలి సీ వీడ్ తయారీ కేంద్రం ఏర్పాటుకు కృషి



**మచిలీపట్నం, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** మహిళలు స్వయం ఉపాధి రంగంలో తమదైన గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. బుధవారం మచిలీపట్నంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీ వీడ్ తయారీ శిక్షణ కేంద్రాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు, వారు తయారు చేసే ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెర్ప్, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సీ వీడ్ సాగు, తయారీకి సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గత ఏడాది నుంచి బాపట్లలో సీ వీడ్ సాగుపై శిక్షణ ఇస్తున్నారని, ఇప్పుడు మచిలీపట్నంలోనూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. సీ వీడ్ ఉత్పత్తులతో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. పచ్చి సీ వీడ్‌ను కిలో రూ.30 వరకు, తేమ శాతం 10 కంటే తక్కువగా ఉండే ఎండు సీ వీడ్‌ను కిలో రూ.160 వరకు విక్రయించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. వీటిని వివిధ ఉత్పత్తులుగా రూపొందిస్తే రూ.750 నుంచి రూ.2,500 వరకు మార్కెట్ విలువ లభించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఉత్పత్తికి అదనపు విలువ చేకూర్చే పరిశ్రమలు ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్‌లో సీ వీడ్‌కు మంచి డిమాండ్ ఉందని, ఒకే ముడి పదార్థంతో అనేక ఉప ఉత్పత్తులను తయారు చేయవచ్చని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు సీ వీడ్‌ను భవిష్యత్తులో ఆదాయాన్ని అందించే ముఖ్యమైన వనరుగా గుర్తిస్తున్నారని చెప్పారు. తొలుత చిన్న స్థాయిలో యూనిట్ ఏర్పాటు చేసుకుని, అనంతరం బ్యాంకుల సహకారంతో రుణాలు పొందుతూ పెద్ద పరిశ్రమలుగా విస్తరించేందుకు అవకాశం ఉందన్నారు. సీ వీడ్ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమిని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సముద్ర తీర ప్రాంతంలో అవసరమైన స్థలం అందుబాటులో ఉందని, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు రుణాలు అందుతున్నందున వాటిని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో మాట్లాడి మచిలీపట్నంలో రాష్ట్రంలోనే తొలి సీ వీడ్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. డ్వాక్రా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేసేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఉత్పత్తుల తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్ అంశాల్లో డీఆర్డీఏ ద్వారా అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే మహిళా సంఘాల ప్రతినిధులను ఇతర ప్రాంతాల్లోని యూనిట్లను సందర్శించేలా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని మంత్రి అన్నారు. మచిలీపట్నం ప్రాంతంలో చేపల వేట ఎక్కువగా జరుగుతున్నప్పటికీ, ఎండు చేపలు, ఉప్పు చేపలకు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని వివరించారు. నాణ్యమైన ప్యాకింగ్, సరైన మార్కెటింగ్ విధానాలతో వాటిని విక్రయిస్తే అధిక ధరలు పొందవచ్చని తెలిపారు. సీ వీడ్ ఉత్పత్తుల విషయంలో పరిశోధన, తయారీ, మార్కెటింగ్ సహా అన్ని రంగాల్లో మహిళలకు అవసరమైన సహాయ సహకారాలు అందించే బాధ్యత తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో పోటీ చేసి గెలుద్దాం

- ఏలూరు మేయర్ అభ్యర్థిగా నేనే పోటీ చేస్తా.. రెడ్డి అప్పలనాయుడు స్పష్టం
- జనసేనలోకి ఇతర పార్టీలకు చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తల చేరిక



**ఏలూరు, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలాబలాలకు అనుగుణంగా సమన్వయంతో పోటీ చేసి విజయం సాధించాలని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి, ఆర్టీసీ జోన్-2 చైర్మన్, స్థానిక సంస్థల ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ జనసేన నాయకులు, కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యతనిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేలా కృషి చేస్తామన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా కూటమి పార్టీలు పోటీ చేశాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులు భిన్నంగా ఉంటాయని తెలిపారు. పొత్తులో భాగంగా ఇప్పటికే జనసేన నాయకులు, కార్యకర్తలు అనేక త్యాగాలు చేశారని, పదవులు దక్కక కొంతమంది నిరాశకు గురయ్యారని పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీకి న్యాయం చేస్తారనే నమ్మకం తనకు ఉందన్నారు.

**ఏలూరు మేయర్ అభ్యర్థిగా నేనే పోటీ చేస్తా :**

ఏలూరు నగర మేయర్ అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నట్లు రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

**జనసేనలోకి 50 మంది చేరిక :**

సమావేశం అనంతరం ఏలూరు నగరంలోని 44వ డివిజన్ ఇన్‌ఛార్జి బొత్స మధు ఆధ్వర్యంలో బాలయోగి వంతెన ప్రాంతానికి చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు సుమారు 50 మంది జనసేనలో చేరారు. వీరికి రెడ్డి అప్పలనాయుడు, నారా శేషు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నూతనంగా చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల సమన్వయకర్త కస్తూరి సాయి తేజస్విని, ఏలూరు సమన్వయకర్తలు నారా శేషు, కావూరి వాణిశ్రీ, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర చేనేత వికాస విభాగ కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, నగర అధ్యక్షుడు వీరంకి పండు, గౌరవ అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, కార్యక్రమాల కమిటీ అధ్యక్షుడు రెడ్డి గౌరీ శంకర్, నగర కమిటీ సభ్యులు, క్లస్టర్, డివిజన్ ఇన్‌ఛార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## చిల్లపల్లి శ్రీనివాసరావును కలిసిన ఎర్రబాలెం జనసేన నాయకులు

**పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికల కార్యాచరణపై చర్చ**



**మంగళగిరి, అక్టోబర్ 14 (జనస్వరం) :** మండలంలోని ఎర్రబాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు బుధవారం మంగళగిరి-తెనాలి ఫ్లైఓవర్ సమీపంలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్, స్థానిక సంస్థల ఎన్నికల కేంద్ర సమన్వయ కమిటీ సభ్యుడు, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎర్రబాలెం గ్రామంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరిచేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతోపాటు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని చిల్లపల్లి శ్రీనివాసరావు సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా టీడీపీ నేతల సమాలోచనలు

- కొవ్వూరులో దేవినేని ఉమా, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, బొడ్డు వెంకటరమణ చౌదరి భేటీ
- పార్టీ బలోపేతం, నాయకులు, కార్యకర్తల సమన్వయంపై చర్చ



**కొవ్వూరు, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** తూర్పుగోదావరి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే దిశగా తెలుగుదేశం పార్టీ నాయకులు సమాలోచనలు జరిపారు. మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కొవ్వూరులో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించడం, రానున్న ఎన్నికలకు అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ పార్టీ కార్యక్రమాల అమలుపై దృష్టి సారించాలని సమావేశంలో చర్చించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన కూటమి కార్యాచరణ

- ఏలూరులో పార్లమెంట్ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం
- ఆశావహులు రేపు సాయంత్రంలోగా దరఖాస్తులు అందజేయాలి
- అభ్యర్థుల తుది ఎంపిక పవన్ కల్యాణ్ నిర్ణయం మేరకు



**ఏలూరు, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమయ్యేందుకు ఏలూరు పార్లమెంట్ స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అధ్యక్షతన బుధవారం సాయంత్రం ఏలూరులోని హోటల్ ఎన్‌లో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల సమన్వయకర్తలు, ఆర్టీసీ జోన్-2 చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ పొల్నాటి శ్రీనివాసరావు (బాబ్జి), జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జనసేన నాయకుడు నారా శేషు హాజరయ్యారు. సమావేశంలో రానున్న ఎన్నికల కార్యాచరణ, పోటీ చేయాలనుకునే ఆశావహుల వివరాలు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికలకు సిద్ధం కావాల్సిన అంశాలపై సమాలోచనలు జరిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడంపై దృష్టి సారించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మేయర్, కార్పొరేటర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ తదితర పదవులకు పోటీ చేయాలనుకునే ఆశావహులు తమ దరఖాస్తులను గురువారం సాయంత్రంలోగా ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీకి అందజేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయం మేరకు అభ్యర్థుల తుది ఎంపిక జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేస్తూ ప్రజల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మితో పాటు ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం
- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఎంపీ కేశినేని చిన్ని, హోంమంత్రి అనిత
- అమ్మవారికి ప్రత్యేక పూజలు.. రాష్ట్రపతికి వేద పండితుల ఆశీర్వచనం



**విజయవాడ, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం అందించారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, దుర్గగుడి చైర్మన్ బొర్రా గాంధీ తదితరులు స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా, వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల నడుమ రాష్ట్రపతికి ఆశీర్వచనం అందజేశారు.

**రాష్ట్రపతికి అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేత :**
అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అధికారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు శ్రీ కనకదుర్గమ్మ లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి గౌరవపూర్వకంగా సత్కరించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి.

# డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు జాతీయ గుర్తింపు.. 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించిన చంద్రబాబు

- మహిళా సంఘాల ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు
- విజయవాడ, విశాఖపట్నంలో ప్రత్యేక విక్రయ కేంద్రాలు
- మహిళా పారిశ్రామికవేత్తల ఆదాయం పెంపే లక్ష్యం



**విజయవాడ, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు, డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించడంతో పాటు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు అందించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఈ బ్రాండ్‌ను ఆవిష్కరించారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ఒకే బ్రాండ్ పేరుతో మార్కెటింగ్ చేయడం, గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, వారి ఆదాయాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. జాతీయ సరస్ ప్రదర్శనల ద్వారా 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించనున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ ప్రదర్శనల్లో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించడం ద్వారా ఇతర రాష్ట్రాల వినియోగదారులకు వాటిని చేరువ చేయనున్నారు. తద్వారా మహిళా సంఘాలకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి రావడంతో పాటు వారి ఉత్పత్తులకు మరింత గుర్తింపు లభించే అవకాశం ఉంటుంది. మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయాల కోసం విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 'స్వయం' బ్రాండ్ పేరుతో ప్రత్యేక విక్రయ కేంద్రాలను కూడా సిద్ధం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఒకే వేదికపై వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం ఈ కేంద్రాల లక్ష్యం.

**సంప్రదాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ :**
'స్వయం' బ్రాండ్ కింద సంప్రదాయ ఆహార పదార్థాలు, చిరుధాన్య ఉత్పత్తులు, పచ్చళ్లు, మసాలా దినుసులు, హస్తకళలు, బొమ్మలు, చేనేత, వస్త్ర ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఉత్పత్తుల నాణ్యత, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెట్ అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. దీనివల్ల మహిళా సంఘాల ఉత్పత్తులు మార్కెట్లో పోటీపడేందుకు, వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు అవకాశం కలుగుతుంది. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతను బలోపేతం చేయడం, వారి ఉత్పత్తులకు మెరుగైన ధరలు, విస్తృత మార్కెట్లు అందుబాటులోకి తీసుకురావడం, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు 'స్వయం' బ్రాండ్ దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ ఎక్స్-అఫీషియో కార్యదర్శి వాకాటి కరుణ, జిల్లా సమాఖ్యల సభ్యులు పాల్గొన్నారు.

# పులివెందులలో 'సింధూర్ వీధి'గా నామకరణం

- నారాయణ కళాశాల సమీపంలోని వీధికి కొత్త పేరు
- నామఫలకాన్ని ఆవిష్కరించిన బీజేపీ నాయకులు




**పులివెందుల, అక్టోబర్ 14 (జనస్వరం) :** ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో పులివెందుల పట్టణంలోని నారాయణ కళాశాల సమీపంలో ఉన్న ఓ వీధికి 'సింధూర్ వీధి'గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నామఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ.. భారత సైనికుల ధైర్యసాహసాలు, త్యాగాలు, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర్‌ను స్మరించుకుంటూ వీధికి ఈ పేరు పెట్టినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై. నవీన్, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, లక్ష్మయ్య, విజయలక్ష్మి, లక్ష్మీ నాడీ, రమణారెడ్డి, వాజ్‌పేయి నాయుడు, విష్ణు యాదవ్, శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, గ్రామీణ పారిశ్రామికవేత్తల అభివృద్ధికి సరస్ అద్భుత వేదిక

- నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ సరస్ ప్రారంభం
- కేంద్ర మంత్రి పెమ్మసానితో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కొండపల్లి
- మహిళలకు ఉత్పత్తుల విక్రయాలు, ప్యాకేజింగ్, బ్రాండింగ్‌పై ప్రత్యేక శిక్షణ



**విజయవాడ, అక్టోబర్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** మహిళా సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి జాతీయ సరస్ అద్భుత వేదికగా నిలుస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రారంభం కానున్న జాతీయ సరస్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తమ స్వగ్రామాల్లో ఉత్పత్తులు తయారు చేస్తున్న మహిళలకు జాతీయ సరస్ ద్వారా తమ నైపుణ్యాలను ప్రదర్శించడంతో పాటు ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తుందని మంత్రి తెలిపారు. తద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోగలరన్నారు. వీరి విజయాలు చూసి గ్రామాల్లో మరింత మంది మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఉత్పత్తుల ధరల నిర్ణయం, మార్కెట్‌లో కొనుగోలు శక్తికి అనుగుణంగా ధరలు నిర్ణయించుకోవడం, ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై ఈ మేళా ద్వారా అవగాహన కలుగుతుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారా పారదర్శకంగా ప్రదర్శన శాలలను కేటాయించి దళారీ వ్యవస్థకు పూర్తిగా తావులేకుండా చేశామని కొండపల్లి స్పష్టం చేశారు. గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల మహిళలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకునే అవకాశం కల్పించడంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రం ద్వారా ప్రభుత్వ పథకాలు, ఉత్పత్తుల ప్యాకింగ్, బ్రాండింగ్, ధరల నిర్ణయం, ప్రచారంపై శిక్షణ అందిస్తున్నామని వివరించారు. మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, వివిధ ఆర్థిక పథకాలపై బ్యాంకులు, ఆర్థిక సంస్థల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పశుసంవర్ధక, వ్యవసాయ, మత్స్య రంగాల్లో అందుబాటులో ఉన్న ఉపాధి, వ్యాపార అవకాశాలపై కూడా విజ్ఞాన కేంద్రం ద్వారా సమాచారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు ప్రతి జిల్లా నుంచి 300 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీసుకువచ్చి సరస్ మేళా, విజ్ఞాన కేంద్రం ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని కొండపల్లి వెల్లడించారు. వేదికపై నిర్వహించే అన్ని శిక్షణా కార్యక్రమాలను అధికారిక యూట్యూబ్ మాధ్యమం ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తిని అందిస్తామని తెలిపారు. గురువారం జరగనున్న ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరవుతారని మంత్రి కొండపల్లి తెలిపారు. జాతీయ సరస్ వేదిక ద్వారా రాష్ట్రంలోని మహిళలకు భవిష్యత్తులో మరిన్ని విజయావకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు



**పులివెందుల, అక్టోబర్ 14 (జనస్వరం) :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో బుధవారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాష్ట్ర కుస్తీ పోటీల్లో స్వర్ణం.. జాతీయ స్థాయికి గిరిజన బాలిక

- అండర్-14, 30 కేజీల విభాగంలో కుంజా దివ్యకు బంగారు పతకం
- న్యూఢిల్లీలో జరిగే జాతీయ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపిక
- విద్యార్థినిని అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు



**వి.ఆర్.పురం, అక్టోబర్ 14 (జనస్వరం) :** మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన సోములగూడెంకు చెందిన విద్యార్థిని కుంజా దివ్య రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. సోములగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశా లలో ఎనిమిదో తరగతి చదువుతున్న దివ్య పల్నాడు జిల్లా కారెంపూడిలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో ప్రతిభ చాటింది. అండర్-14 విభాగంలో 30 కేజీల కేటగిరీలో పోటీపడి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఈ నెల 30వ తేదీ నుంచి నవంబర్ 5వ తేదీ వరకు న్యూఢిల్లీ లో జరగనున్న జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుంది.

**పాఠశాలలో హర్షాతిరేకం :**
గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ మనోహర రావు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ దివ్య పతకం సాధించి రాష్ట్రానికి, జిల్లాకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దివ్య విజయం వెనుక కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధాన కోచ్ శివకుమార్, భద్రమ్మ, రాధలను అభినందించారు. వారి శిక్షణ, ప్రోత్సాహంతోనే దివ్య ఈ ఘనత సాధించిందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థులు క్రీడల్లోనూ రాణించగలరని దివ్య నిరూపించిందని తెలిపారు.

# కూనవరం నూతన ఎస్సైగా వెంకట్రావు బాధ్యతల స్వీకరణ

- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం
- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా
- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వెల్లడి



**కూనవరం, అక్టోబర్ 14 (జనస్వరం) :** కూనవరం మండల నూతన ఎస్సైగా వెంకట్రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాజవొమ్మంగి నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు పోలీసు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని చెప్పారు. గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంత ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొని నూతన ఎస్సై వెంకట్రావుకు అభినందనలు తెలిపారు.

# భక్తి పారవశ్యంలో గోపన్నపాలెం



**దెందులూరు, అక్టోబర్ 14 (జనస్వరం) :** మండలంలోని గోపన్నపాలెంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధ వారం అమ్మవారు మహాచండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బంతి పూలు, తులసి ఆకులతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ భజనలు, కోలాటం, కూచిపూడి నృత్యం తదితర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో సందడిగా మారుతున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, తోట రామకృష్ణ, యెనుగు అచ్చారావు, సెట్టిపల్లి అజయ్, తోట అచ్చారావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ఎన్నికల సన్నద్ధతపై అధికారుల తనిఖీలు

- బూరుగుపూడి, కృష్ణవరం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన
- ఏర్పాట్లు, భద్రతా పరిస్థితులపై అధికారుల సమీక్ష



**కిర్లంపూడి, అక్టోబర్ 14 (జనస్వరం) :** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కిర్లంపూడి మండలంలోని బూరుగుపూడి, కృష్ణవరం గ్రామాల్లో అధికారులు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావు, ఎంపీడీవో బి. హరికృష్ణ, ఎస్ఐ జి. సతీష్‌బాబు పాల్గొన్నారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సంయుక్తంగా పరిశీలించి, అక్కడి వసతులను సమీక్షించారు. బూరుగుపూడిలోని స్వర్ణ గ్రామం 1, 2 ప్రాంతాలను ఎంపీడీవో బి. హరికృష్ణ ప్రత్యేకంగా తనిఖీ చేసి, అవసరమైన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# దెందులూరు మండలంలో ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు

**దెందులూరు, అక్టోబర్ 14 (జనస్వరం) :** మండలంలోని 19 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ అధికారులు బుధవారం జాబితాను విడుదల చేశారు. మొత్తం స్థానాల్లో జనరల్‌కు 5, జనరల్ మహిళలకు 5, బీసీలకు 2, బీసీ మహిళలకు 2, ఎస్సీలకు 3, ఎస్సీ మహిళలకు 2 స్థానాలు కేటాయించారు. రిజర్వేషన్ల వివరాల ప్రకారం చల్ల చింతలపూడి, దెందులూరు-3, గాలాయగూడెం, గోపన్నపాలెం-1, కొత్తగూడెం స్థానాలు జనరల్‌కు కేటాయించారు. దెందులూరు-1, దెందులూరు-2, గోపన్నపాలెం-2, జోగన్నపాలెం, రామారావుగూడెం స్థానాలు జనరల్ మహిళలకు కేటాయించారు. దోసపాడు, పెరుగుగూడెం, పోతునూరు-2 స్థానాలు ఎస్సీలకు, కొవ్వలి-1, సోమవరప్పాడు స్థానాలు ఎస్సీ మహిళలకు రిజర్వు చేశారు. కొవ్వలి-3, పోతునూరు-1 స్థానాలు బీసీలకు, కొవ్వలి-2, మేదినరావుపాలెం స్థానాలు బీసీ మహిళలకు కేటాయించారు. రిజర్వేషన్ల జాబితా విడుదల కావడంతో మండలంలో స్థానిక ఎన్నికల సందడి మొదలైంది. ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.

# రోడ్డు పక్కన దుకాణాలు.. నిత్యం ప్రమాదాలు

- ప్రమాదాలతో బెంబేలెత్తుతున్న వాహనదారులు..
- చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి



**దెందులూరు, అక్టోబర్ 14 (జనస్వరం) :** ఏలూరు నుంచి సోమవరప్పాడు మీదుగా జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. జేఎంజే పాఠశాల, బీఈడీ కళాశాల సమీపంలో రహదారికి ఇరువైపులా పండ్ల దుకాణాలు, చెరుకు రసం బళ్లు, ఇతర వ్యాపారాల కోసం షెడ్లు ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రహదారి పక్కన దుకాణాల నిర్వహణతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో పలుమార్లు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా, బుధవారం కూడా మరో ప్రమాదం జరిగింది. గతంలోనూ భారీ ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారి పక్కన ఉన్న దుకాణాలు, ఆక్రమణలను పరిశీలించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మూలమలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- కారు-ఆటో ఢీకొని వృద్ధుడు మృతి.. పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులు భద్రాచలం ఆసుపత్రికి తరలింపు

**వరరామచంద్రాపురం, అక్టోబర్ 14 (జనస్వరం) :** మండలంలోని రామవరం పంచాయతీ పరిధిలోని అడవి వెంకన్నగూడెం గ్రామ శివారులో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మూలమలుపు వద్ద కారు, ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో సోములగూడెం గ్రామానికి చెందిన మీడియం సత్యనారాయణ అనే వృద్ధుడు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. చింతూరు నుంచి వరరామచంద్రాపురం వైపు వస్తున్న ఆటోను అడవి వెంకన్నగూడెం సమీపంలోని మూలమలుపు వద్ద కారు ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. చొప్పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళతో పాటు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న మరికొందరిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

## వైఎస్ కుటుంబం పదవులు అనుభవించింది.. పులివెందులకు చేసిందేమిటి?

- గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని బీటెక్ రవి విమర్శ
- కూటమి సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వివరిస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడాలని పిలుపు



**పులివెందుల, అక్టోబర్ 14 (జనస్వరం) :** వైఎస్ కుటుంబానికి 1978 నుంచి ముఖ్యమంత్రి పదవులతో పాటు వివిధ పదవుల్లో ఎన్నో అవకాశాలు లభించినప్పటికీ పులివెందులకు ఏం చేశారని టీడీపీ నేత బీటెక్ రవి ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ చివరి అవకాశం ఇవ్వాలని అడగడం ఏమిటని నిలదీశారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ కుటుంబానికి చెందినవారు పదవులు అనుభవించినా పులివెందుల అభివృద్ధికి తగిన కృషి చేయలేదని బీటెక్ రవి విమర్శించారు. గత ఐదేళ్లలో అభివృద్ధి పనులు చేపట్టలేదని, మున్సిపాలిటీ పనుల్లో ఏడు శాతం కమీషన్లు తీసుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు ప్రతి గడపకూ వెళ్లాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల దిశగా కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ధర్మవరంలో వైభవంగా కనకదుర్గమ్మ అన్నదాన కార్యక్రమం

**ఉత్సవ కమిటీకి రూ.20 వేల విరాళం అందజేసిన ముదునూరి మురళీకృష్ణంరాజు**



**ప్రత్తిపాడు, అక్టోబర్ 14 (జనస్వరం) :** మండలంలోని ధర్మవరం గ్రామంలో శ్రీ విజయదశమి దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, నియోజకవర్గ నాయకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు ఉత్సవ కమిటీకి రూ.20 వేల విరాళాన్ని అందజేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదునూరి మురళీ కృష్ణంరాజు ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి, మాజీ ఉపసర్పంచ్ జువ్వల సత్యనారాయణ, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, వార్డు సభ్యుడు కోన సత్తిబాబు, కోన బాబ్జి, పెండ్యాల అబ్బు, గొనగాని వీరబాబు, కోన ప్రకాష్, గొనగాని లోవరాజు, గదుల ప్రసాద్, రాముడి కృష్ణయ్య, స్వయంవరపు తాతాజీ, భవానీ భక్తులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చింతూరులోనే ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలి

- వి.ఆర్.పురంలో వాహనాల బంద్ విజయవంతం..
- స్వచ్ఛందంగా ఆటోలు, టాటా మ్యాజిక్‌ల నిలిపివేత



**వి.ఆర్.పురం, అక్టోబర్ 14 (జనస్వరం) :** వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలను చింతూరులోనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వి.ఆర్.పురం మండల ఆటో యూనియన్ ఇచ్చిన బంద్ పిలుపు విజయవంతమైంది. యూనియన్ పిలుపునకు సంఘీభావంగా మండలవ్యాప్తంగా ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాల యజమానులు స్వచ్ఛందంగా తమ వాహనాలను నిలిపివేశారు. దీంతో మండలంలో రవాణా సేవలకు అంతరాయం ఏర్పడింది. బంద్ అనంతరం వాహనదారులు చింతూరు ఆర్టీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గత మూడు నెలల వరకు చింతూరు ఆర్టీఓ కార్యాలయంలోనే వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించేవారని తెలిపారు. అయితే ప్రస్తుతం అకస్మాత్తుగా రాజానగరానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని ఆదేశించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజానగరంలో స్కానింగ్ యంత్రాల ద్వారా నిర్వహించే పరీక్షల్లో చిన్న చిన్న కారణాలతోనూ వాహనాలు విఫలమవుతున్నాయని, దీంతో పేద డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వి.ఆర్.పురం నుంచి రాజానగరానికి వెళ్లాలంటే 100 నుంచి 150 కిలోమీటర్ల మేర ఘాట్ రోడ్డులో ప్రయాణించాల్సి వస్తోందని, ఈ ప్రయాణం ప్రమాదకరంగా ఉండటంతో పాటు అదనపు ఖర్చుల భారాన్ని మోపుతోందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గతంలో మాదిరిగానే చింతూరు ఆర్టీఓ కార్యాలయంలో అన్ని వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. వాహనదారుల ఐక్యతతో బంద్ విజయవంతం కావడంతో అధికారులు స్పందించి, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం మండల ఆటో యూనియన్ సభ్యులు, టాటా మ్యాజిక్, ఆటో డ్రైవర్లు, వాహన యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




